# నమస్తే తెలంగాణ

DISTRICT SUPPLEMENT

## మహబూబ్‌నగర్

### నారాయణపేట

మంగళవారం 7 నవంబర్ 2023 | MAHABUBNAGAR NARAYANPET | పేజీలు : 12

TUESDAY, NOVEMBER 7, 2023 | | PAGES


'పక్కన కృష్ణమ్మ ఉన్నా ఫలితమేమీ లేకపాయే.. పాలమూరు, నల్లగొండ, ఖమ్మం మెట్టు పంటలెండె..' అని గతంలో నేనే పాట రాసినా.. పక్కనే కృష్ణానది పారుతున్నా సాగుకు, తాగనిక్కె చుక్క నీరు కూడా రాలే.. రాకపోగా ప్రజలను ఆగం చేసింన్రు.. నారాయణపేట, మక్తల్, కొడంగల్, జడ్చర్ల, షాద్‌నగర్‌కు నీళ్లు రావాలె.. అని బాగా ఆలోచించి 'పాలమూరు' ఎత్తిపోతల పెట్టిన.. దానిని ఆపనింకె 196 కేసులేసింన్రు.. దేవుడి దయ వల్ల కేసులన్నీ పోయినయ్.. ఎన్విరాన్‌మెంట్ క్లియరెన్స్ కూడా వచ్చింది.. నేను వచ్చి లిఫ్ట్ స్విచ్ ఆన్ చేశా..

- ముఖ్యమంత్రి కేసీఆర్

- గట్టి మనిషి ఆల వెంకటేశ్వర్‌రెడ్డి..
- అనుక్షణం ప్రగతికి తపించే వ్యక్తి బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి..
- బాగా హుషారైన, మనస్సునిండా కోరుకునే నేత ఎస్.రాజేందర్‌రెడ్డి..
- నియోజకవర్గం బాగుపడాలని కోరే వ్యక్తి చిట్టెం రామ్మోహన్‌రెడ్డి..



# ధరణి తీసేస్తే దళారీ రాజ్యమే..

## మనల్ని సర్వనాశనం చేసింది హస్తం పార్టీనే..

- తెలంగాణను కాంగ్రెస్ గద్దలపాలు చేయొద్దు
- కృష్ణ, తుంగభద్ర నదులు పారుతున్నా.. నాడు ఒక్క ప్రాజెక్టు కట్టమని చెప్పలేదు
- ప్రజల్లారా హస్తం పార్టీతో తస్మాత్ జాగ్రత్త
- మనకు గుండు కొట్టేందుకే వారి ఆరాటం
- కేంద్రాన్ని నూరుసార్లు అడిగినా కొత్త జిల్లాలకు మెడికల్, నవోదయ కళాశాలలు రాలే..
- 196 కేసులను అధిగమించి 'పాలమూరు' ఎత్తిపోతలను ప్రారంభించుకున్నాం..
- తలరాతను మార్చే వజ్రాయుధం ఓటు
- ప్రజల్లో ప్రజాస్వామ్య పరిణతి రావాలి
- మన బాగోగులు చూసే పార్టీకే పట్టం కట్టాలి
- ప్రజా ఆశీర్వాద సభల్లో సీఎం కేసీఆర్

'రాహుల్ గాంధీకి ఎద్దు తెలుసా.. ఎవుసం తెలుసా.. ధరణిని బంగాళాఖాతంలో వేస్తారట.. అన్నోళ్లనే మీరు ఓటుతో బుద్ధి చెప్పి బంగాళాఖాతంలో వేయాలి.. కాంగ్రెస్ వస్తే దళారీ రాజ్యం వస్తుంది.. ఇప్పటికే మనల్ని ఆ పార్టీ సర్వనాశనం చేసింది.. కృష్ణా, తుంగభద్ర నదులు పారుతున్నా ఒక్క ప్రాజెక్టు కట్టాలని నాటి ఇక్కడి నేతలు చెప్పలే.. అధికారంలో ఉన్న పార్టీలకు సోయిలేక పాయే.. మీకు గుండు కొట్టేందుకు కాసుక్కోని కూసున్నరు.. ప్రజల్లరా తస్మాత్ జాగ్రత్త.. తెలంగాణను హస్తం పార్టీ గద్దలపాలు చేయొద్దు.. తలరాతను మార్చే వజ్రాయుధం ఓటు.. ప్రజల్లో ప్రజాస్వామ్య పరిణతి రావాలి.. మన బాగోగులు చూసే పార్టీకే పట్టం కట్టాలి'.. అని ప్రగతి ప్రదాత, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు అన్నారు. సోమవారం మహబూబ్‌నగర్, జోగులాంబ గద్వాల, నారాయణపేట జిల్లాలోని నాలుగు నియోజకవర్గాలు దేవరకద్ర, గద్వాల, మక్తల్, నారాయణపేటలో ప్రజా ఆశీర్వాద సభలు గ్రాండ్ సక్సెస్ అయ్యాయి. ఆయా ప్రాంతాల్లో ఎమ్మెల్యేలు ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, చిట్టెం రామ్మోహన్‌రెడ్డి, రాజేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సభలకు మంత్రులు నిరంజన్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్‌తోపాటు కార్పొరేషన్ల చైర్మన్లు, ముఖ్య నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దళితబంధును పుట్టించిందే కేసీఆర్ అన్నారు. ఎలక్షన్లలో ఆగం కావొద్దని.. అభివృద్ధిని చూసి ఓటెయ్యాలన్నారు. వ్యక్తి, పార్టీ చరిత్ర గురించి తెలుసుకొని పట్టం కట్టాలని పిలుపునిచ్చారు.

- మహబూబ్‌నగర్ (నమస్తే తెలంగాణ ప్రతినిధి)/ దేవరకద్ర/ గద్వాల/ మక్తల్/ నారాయణపేట, నవంబర్ 6

లోపలి పేజీల్లో..



మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి



నారాయణపేట నియోజకవర్గ కేంద్రంలోని మినీ స్టేడియంలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభకు భారీగా హాజరైన బీఆర్‌ఎస్ నేతలు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు

I

నాలుగో రోజు 12 నామినేషన్లు